గనుల లీజును పునరుద్ధరించాలి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రాష్ట్రంలోని కేటాయించిన గనుల లీజులు పునరుద్ధరించాలని స్టీల్ సీఐటీయూ గౌరవాధ్యక్షులు జె.అయోధ్య రామ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉక్కునగరం స్టీల్ సీఐటీయూ కార్యాల యంలో నూతన కార్మికుల సమావేశం ఐ.లోకేష్ అధ్యక్షతన జరిగింది. అయోధ్య రామ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ తీసుకుని విశాఖ స్టీల్ ప్లాంట్ కేటాయించిన గర్భం మాంగనీస్, సారిపల్లి ఇసుక రీచ్‌లను తక్షణం పునరుద్ధరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. నేటి వరకు వీటిని కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం వీటిని పునరుద్ధరించకుండా విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై భారం మోపుతోందని ఆయన వివరించారు. కార్యక్రమంలో స్టీల్ సీఐటీయూ ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి, స్టీల్ సీఐటీయూ అధ్యక్షులు వైటి దాస్, స్టీల్ సీఐటీయూ ప్రతినిధులు పి.శ్రీనివా సరాజు, పుల్లారావు, రాజా, దాసరి శివ, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

నేవల్ డాక్‌యార్డ్‌లో టార్ముగ్లీ ఫాస్ట్ అటాక్ క్రాఫ్ట్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: తూర్పు నౌకాదళ కమాండ్ ఆధ్వర్యంలో స్థానిక నేవల్ డాక్‌యార్డ్‌లో టార్ముగ్లీ అనే ఫాస్ట్ అటాక్ క్రాఫ్ట్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ఇండియన్ నేవీ చీఫ్ ఆఫ్ మెటీరియల్ వైస్ అడ్మిరల్ సందీప్ నైతానీ ప్రారంభించారు. 2006లో భారత ప్రభుత్వంచే మాల్దీవియన్ నావల్ డిఫెన్స్ ఫోర్సెస్‌కి బహుమతిగా ట్రింకాట్ క్లాస్ ఎఫ్ఏసీ అందించబడింది. ఈ సంవత్సరం మే నెలలో నౌక తిరిగి వచ్చింది. విశాఖపట్నంలోని నేవల్ డాక్‌యార్డ్ ద్వారా విస్తృతమైన పునరుద్ధరణ పనుల తర్వాత, దాని ప్రస్తుత అవతార్‌లో పునర్నిర్మ చేయబడింది. ఈ యుద్ధనౌకలో అధునాతన ఎంటీయూ ఇంజన్లు, వాటర్ జెట్ ప్రొపల్షన్, లేటెస్ట్ కమ్యూనికేషన్ పరికరాలు, 30 ఎంఎం గన్ అధునాతన రాడార్ సిస్టమ్ ఉన్నాయని సందీప్ నైతాని తెలిపారు.

జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలో సొంత్యాం నడింపల్లి సత్యనారాయణ రాజు ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం జాతీయ ఇంధన పరిరక్షణ సందర్భంగా కళా శాలలో ఐఐసీ, ఐఈఈఈ చాప్టర్, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఇంధన పరిరక్షణ పునరుత్పాదక శక్తి అనే అంశంపై అవగాహన కల్పించారు. డాక్టర్ ఎం.ప్రేమ కుమార్ కంప్యూటరీకరణ మాధ్యమం గుండా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల నుంచి నీల కుండీలు గ్రామం వరకు మెగా ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శంభు ప్రసాద్, డాక్టర్ జె.రాజ మురుగదాస్, డాక్టర్ రాజా మురుగదాస్, ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.కృష్ణం నాయుడు, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ పి.నవీన్ పాల్గొన్నారు.

సేంద్రియ ఉత్పత్తులు ఆరోగ్యకరం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: గో-ఆధారితంగా ప్రకృతి సేద్యంతో తయారైన సేంద్రియ ఉత్పత్తులు ఎంతో ఆరోగ్యకరమని జీవీఎంసీ కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ అన్నారు. గురువారం ఆయన ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో ప్రకృతి వ్యవసాయదారులు, రైతు సాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్గానిక్ మేళాలో మాట్లాడారు. 160 ఆర్గానిక్ ఉత్పత్తులతో కూడిన స్టాళ్ళను సందర్శించారు. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరు ఆరోగ్య శ్రద్ధకు ప్రాధాన్యతనిస్తూ ఆర్గానిక్ ఉత్పత్తుల వినియోగానికి మొగ్గు చూపుతున్నారన్నారు. తద్వారా రైతులకు, కుటీర పరిశ్రమలకు ఎంతో ప్రోత్సాహం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పెరి రామకృష్ణారావు, విద్యా భారత జాతీయ అధ్యక్షులు దూసి రామకృష్ణ మూర్తి, గో-ఆధారిత ప్రకృతి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ రాజు, ఆర్.వై.ఎస్.ఎస్. మార్కెటింగ్ సీనియర్ థీమేటిక్ లీడ్ ప్రభాకర్, ఆర్.వై.ఎస్.ఎస్. ప్రతినిధి కృష్ణారావు, గో-ఆధారిత ప్రకృతి రైతు సంఘం అధ్యక్షులు సుబ్రహ్మణ్య వర్మ తదితరులు పాల్గొన్నారు.

ఏపీఐఐసీ ఐలా నుండి 74 లక్షలు ఆస్తిపన్ను వసూళ్లు



విశాలాంధ్ర - గాజువాక: గాజువాక రెవెన్యూ విభాగంలో ఏళ్లతరబడి పేరుకుపోయిన ఆస్తి పన్ను బకాయిలు వసూలు చేయడంలో ఆ జోన్ రెవెన్యూ అధికారులు, సిబ్బంది విశేష కృషి కనబరుస్తున్నారు. ఇటీవల కాలంలో అనేక సంస్థల నుండి పెద్ద ఎత్తున ఆస్తిపన్ను వసూలు చేపట్టారు. అందులో భాగంగా గురువారం 60వ వార్డు పరిధిలో ఉన్న ఏపీఐఐసీ ఐలా నుండి జీవీఎంసీ జోన్ 6 రెవెన్యూ విభాగం అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ రామనారాయణ సారథ్యంలో 74 లక్షల 73 వేల 175 రూపా యల ఆస్తి పన్నును చెక్కు రూపంలో వసూలు చేసి జోనల్ కమిషనర్ పి.సింహాచలంకు అందజేశారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ సింహాచలం రెవెన్యూ అధికారులను అభినందించారు. ఇంత పెద్ద మొత్తంలో పన్ను వసూళ్లకు కృషి చేసిన ఆర్వో ఎం.శ్రీకాంత్, ఆర్ఐలు సయ్యద్ సుభాన్, రెడ్డి మోహన్, కే.శివ, టాక్స్ కలెక్టర్ బి.శ్రీనివాస్, డిసిఆర్ ఫణిరామ్, సిబ్బందిని అధికారులను అభినందించారు.

ఫుడ్ కమిషన్ చైర్మన్‌కు నిరసన సెగ



విశాలాంధ్ర - చింతపల్లి: తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు గడచిన మూడు రోజులుగా అంగన్వాడీలు నిరవధిక సమ్మె చేస్తున్న విషయం పాఠకులకు తెలిసిందే. ఈ క్రమంలో చింతపల్లి వచ్చిన ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్ రెడ్డికి అంగన్వాడీల నుంచి నిరసన తెగ తగిలింది. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరుతూ ఆయన కాన్వాయ్‌ని స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అంగన్వాడీలు అందించిన సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తీసుకున్నారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు.

మహిళలు స్వశక్తితో ఎదగాలి



విశాలాంధ్ర - మల్కాపురం: జనాభాలో 50 శాతం ఉన్న మహిళలు అన్ని రంగాలలో స్వశక్తితో ఎదగాలని స్త్రీ వన్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి స్టెల్లా మేరీ మైఖేల్ అన్నారు. అంబేద్కర్ కాలనీలో జరిగిన మహిళా సాధికారత కార్య క్రమంలో ఆమె మాట్లాడారు. మహిళలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.వి.ఎస్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మహిళా ఉద్యమాలు బలోపేతం కావాలన్నారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయా దేవి, ముస్తారి బేగం తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

విశాలాంధ్ర - గోపాలపట్నం: శ్రీకాకుళం జిల్లా ఒక రోజు పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం ఉదయం 9:18 గంటలకు ప్రత్యేక విమానంలో విశాఖ విమానాశ్రయంకు చేరుకున్నారు. రాష్ట్ర మంత్రులు, అధికారులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం విశాఖ విమానాశ్రయం నుంచి శ్రీకాకుళం జిల్లా ప్రారం భోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఉదయం 9:28 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్లో ముఖ్యమంత్రి బయలుదేరి వెళ్లారు.

పాలక మండలి సమావేశం

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం పాలకమండలి సమావేశం గురువారం కృష్ణా పురం గోశాలలో జరిగింది. సమావేశంలో మొత్తం అం శాలలో మూడు అంశాలు మాత్రమే ఆమోదం పొంద లేదు. సమావేశంలో పాలక మండలి అధ్యక్షులు పి.అశోక్ గజపతి రాజు, ఈఓ ఎస్.శ్రీనివాసమూర్తి, అధికారులు, సిబ్బంది, పాలక మండలి సభ్యులు హాజరయ్యారు.

తపాలా ఉద్యోగుల నిరసన

విశాలాంధ్ర - ముంచంగిపుట్టు: అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండల పరిధిలో గల తపాలా ఉద్యోగులు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గల గాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. నిరవధిక సమ్మెలో భాగంగా పెదబయలు ఎస్ఓ పరిధిలోని గ్రామీణ తపాలా ఉద్యోగులు గురువారం ముంచింగిపుట్టు మండల కేంద్రంలోని జాతిపిత మహాత్మగాంధీ విగ్రహం ఎదుట ఆందోళన చేపట్టారు. సమస్యలు పరిష్కరించాలని పలు నినాదాలు చేశారు. అనంతరం పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పెన్షన్‌తో పాటు అన్ని రకాల ప్రయోజనాలు కల్పించాలని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో తపాలా ఉద్యోగులు ప్రసాద్‌రావు, సురేష్, జయరాం, శ్రీను పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఆలీవర్ రాయి

విశాలాంధ్ర - భీమిలి: కేథ రిన్ విద్యా సంస్థల అధినేత ఆలీవర్ రాయి స్థానికులకు అండగా నిలిచి మానవత్వం చాటుకున్నారు. తగరపువలస జశ్వంత్ రెడిమేడ్స్ ఇటీవలే అగ్నికి ఆహుతైన సంగతి తెలి సిందే. ఆ షాపులో పనిచేస్తున్న 29 మంది సిబ్బం దికి ఆలీవర్ రాయి, వెంపాడ శ్రీనివాసరెడ్డి సౌలభ్యంతో నిత్యా వసర సరుకులు, 50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. వారిలో ఐదుగురికి ఉపాధి కల్పిస్తామన్నారు.

ఫిట్జీ టాలెంట్ రివార్డ్ పరీక్షకి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: దేశంలోనే పోటీ పరీక్షలకు ప్రధాన సంస్థ ఫిట్జీ ఏడో తరగతి నుంచి పదోతరగతి ప్లస్ వన్ తరగతుల్లోని విద్యార్థుల కోసం ఫిట్జీ టాలెంట్ రివార్డ్ ఎగ్జామ్ (ఎఫ్ టి ఆర్ ఈ)ని నిర్వహిస్తోందని ఫిట్జీ మేనే జింగ్ పార్టనర్, విశాఖ సెంటర్ హెడ్ పెండేల మస్తాన్ రావు తెలిపారు. డిసెంబర్ 24, వచ్చే ఏడాది జనవరి 07, 2024 తేదీలలో విద్యార్థులు తమ సౌలభ్యం మేరకు పరీక్షలలో పాల్గొనడానికి అవకాశాలను అందిస్తోంద న్నారు. పరీక్ష ఆన్లైన్ మోడ్లో మాత్రమే నిర్వహించబడు తుందన్నారు. విద్యార్థులు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ కోసం డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు డాట్ ఫిట్జీ-ఎఫ్ టి ఆర్ ఈ డాట్ కామ్ సందర్శించవచ్చు లేదా ఆఫ్లైన్ మోడ్ ద్వారా నమోదు చేసుకోవడానికి సమీపంలోని ఫిట్జీ కేంద్రాన్ని సంప్రదిం చవచ్చని చెప్పారు. చివరి తేదీ సంబంధిత పరీక్ష తేదీకి రెండు రోజుల ముందు (అనగా, 24 డిసెంబర్ 2023 టెస్ట్ కోసం 22 డిసెంబర్ 2023, జనవరి 7, 2024 టెస్ట్ కోసం 5 జనవరి 2024 1 ముగుస్తుందన్నారు.

17న కార్పెంటర్ల ఆత్మీయ కలయిక



విశాలాంధ్ర - గొలుగొండ: అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం ఏఎల్ పురం గ్రామంలో శ్రీ కామాక్షి వీరబ్రహ్మేంద్ర వడ్రంగి పనివాళ్ల సంఘం యూనియన్ ప్రెసిడెంట్ తామరపల్లి శివ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీన కార్పెంటర్ల ఆత్మీయ కలయిక జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ప్రతిఒక్కరు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - నక్కపల్లి: మండలంలో నక్కపల్లి బలిరెడ్డి సత్యవతి హాకీ మైదానంలో రాష్ట్ర స్థాయి అండర్ 19 బాల, బాలికల హాకీ పోటీలను రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, సర్పంచ్ నేతల జయరత్నకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరీ రాంబాబు, బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబులు మాట్లాడుతూ ఈ హాకీ టోర్నమెంటుకు 13 జిల్లాల 600 మంది క్రీడాకారులు పాల్గొంటారన్నారు. వీసం రామకృష్ణ మాట్లాడుతూ నక్కపల్లి అంటే హాకీ, హాకీ అంటే నక్కపల్లి అన్న విధంగా ఈ ప్రాంతంలో క్రీడాకారులు మంచిగా రాణిస్తూ భవిష్యత్తులో ఉజ్వల భవిష్యత్తు సాధించాలన్నారు. ఈ పోటీలలో బాలికల విభాగంలో ప్రకాశం, చిత్తూరు, అనంతపురం గెలుపొందగా, కర్నూల్, కృష్ణ, తలపడగా డ్రాతో ముగిసాయి. గర్ల్స్ విభాగంలో అనంతపురం, చిత్తూరు తలపడగా చిత్తూరు 4-0 గెలుపొందింది. ఈ కార్యక్రమంలో అనకా పల్లి జిల్లా డిఐఇవో సుజాత, స్టేట్ హాకీ టోర్నమెంట్ అడ్వైజర్ సుధీర్, ప్రభుత్వ జూనియర్ ప్రిన్సిపాల్ శైలజా, బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొల్నాటి తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

కరువు, తుఫానులను జాతీయ విపత్తుగా ప్రకటించాలి

విశాలాంధ్ర - విశాఖ: రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితి కారణంగా తీవ్రమైన కరువు నెలకొన్న పరిస్థితుల్లో గోరు చుట్టుపై రోకలి పోటులా విరుచుకుపడిన మిచౌంగ్ తుఫాను ఉన్న కొద్దిపాటి వ్యవసాయాన్నీ పూర్తిగా తుడిచిపెట్టిందని సీపీఐ జిల్లా కార్య దర్శి ఎం.పైడిరాజు పేర్కొన్నారు. తుపాను బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాల యంలో వద్ద నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 18 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, విశాఖపట్నం జిల్లాలోని పద్మనాభం, భీమిలి, ఆనందపురం తదితర రూరల్ ప్రాంతాల్లో కూడా తీవ్రంగా పంట నష్టం జరిగిందని అన్నారు. తుపాను, కరువు నష్టాన్ని జాతీయ విపత్తుగా గుర్తించి కేంద్రం తక్షణ సాయంగా రూ.1000 కోట్లు, పూర్తి సాయంగా రూ.10 వేల కోట్లు ప్రక టించాలన్నారు. రాష్ట్రంలోని తక్కువ వర్షపాతం నమోదైన 470 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలన్నారు. 2012లో భూపేంద్ర హుడా కమిటీ సిఫార్సుల ప్రకారం ప్రస్తుతం పెరిగిన ఉత్పత్తి ఖర్చులకు అనుగుణంగా నష్టపరిహారం నిర్ణయి ంచాలని, అన్ని పంటలకు పంటల బీమా వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. రెండవ పంట వేసుకునేందుకు అవసరమైన రుణాలు, వరి, మినుము తదితర విత్తనాలు ఉచితంగా అందించాలని, సాగునీటి, మురుగునీటి కాలువలకు మర మ్మతులు చేపట్టాలని, తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని, పత్తి, మిర్చి పంటలను ఎటు వంటి నిబం ధనలు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదల వలసల నివారణకు 200 రోజులు పని కల్పించి, రోజుకు రూ.600లు కూలీగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల అన్ని రకాల ఫీజులు రద్దుచేయాలని, ఎపి డిజాస్టర్ మేనేజ్ మెంట్ విభాగాన్ని హోంశాఖ నుండి రెవెన్యూ శాఖకు అప్పగించాలని, ఈ క్రాప్‌తో సంబంధం లేకుండా వాస్తవ సాగు దారులైన రైతులకు, కౌలు రైతులకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకుడు ఎం.కృష్ణారావు, సిపిఐ ఎం ఎల్ జిల్లా నాయ కుడు వై.కొం డయ్య, ఎం సిపిఐ నాయకుడు కె శంకర్రావు, ఆప్ నాయకులు గౌరీ శంకర్రావు, సీతల్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ.విమల, జి.రాంబాబు, సిపిఎన్ క్షేత్రపాల్, నాయకులు ఎండి బేగం, బి.పుష్పలత, ఎ.దేముడమ్మ, యు.నాగరాజు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: రాష్ట్రంలో నెలకొన్న కరువు, తుఫానులను జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ వర్షాలకు తడిసి పాడైపోయిన వరి పంటతో కలెక్టరేట్ వద్ద సీపీఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. రాష్ట్ర సమితి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద జరుగుతున్న ధర్నాలలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద అనకాపల్లి జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా

సీపీఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ వాతావరణ మార్పులు దృష్ట్యా రాష్ట్రంలో తీవ్రంగా కరువు విలయతాండవం చేస్తున్న సందర్భంలో గోరుచుట్టు మీద రోకలి పోటులా మిచౌంగ్ తుఫాను వచ్చి రైతులను నట్టేట ముంచిందని అన్నారు. మిచౌంగ్ తుఫాను బాధిత రైతులను వెంటనే ఆదుకోవాలని, వ్యవసాయ కూలీలను కూడా ఆదుకోవాలని ఆయన కోరారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల ఇందులో ఏ విధంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారో తెలిపే విధంగా మెడలకు ఉరితాలు వేసుకుని నిరసన ప్రకటించారు. ఆహార పంటలకు 40000, ఉద్యాన పంటలకు ఒక లక్ష, వాణిజ్య పంటలకు 75 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డీఆర్వోకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ అనకాపల్లి జిల్లా సహాయ కార్యదర్శులు రాజాన దొరబాబు, మాకిరెడ్డి రామునాయుడు, కార్యవర్గ సభ్యులు గొల్లు గురుబాబు, బందుల, భద్రం, సుబ్బలక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శివలంక కొండలరావు, వెలుగుల అర్జున్‌రావు, కోరుబిల్లి శంకర్రావు, వియ్యాపు రాజు, వీరచారి, పప్పల ఈశ్వరరవు, దేముడు బాబు, కన్నబాబు, నాగరాజు, నరాల శెట్టి సత్యనారాయణ తదతరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతోనే సృజనాత్మకత

దేవాదాయశాఖ ఈఓ లక్ష్మీ ప్రసన్న

విశాలాంధ్ర - విశాఖ: పుస్తక పఠనంతో పిల్లల్లో జ్ఞానం, సృజనాత్మకత పెంపొందుతుందని దేవా దాయ ధర్మాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లక్ష్మీ ప్రసన్న అన్నారు. టర్నర్ సత్రంలో జరుగుతున్న విశాలాంధ్ర బుక్ హౌస్ పుస్తక మహోత్సవంలో గురువారం వివిధ పాఠశాలల విద్యార్థులకు వీ డెంటల్ ఆసుపత్రి సౌజన్యంతో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఈఓ ప్రసన్న లక్ష్మి క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీ డెంటల్ హాస్పిటల్ డైరెక్టర్ కె.ఎం.కె.రమేష్, విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ పి.ఎ.రాజు ప్రసంగించారు. క్విజ్ మాస్టర్స్‌గా ప్రసన్న కుమార్, నవ్య సిరికి, కె.పృథ్వీ రాజ్ వ్యవహరించారు. విజేతలకు బహుమతులతో పాటు సర్టిఫికెట్, వీ

డెంటల్ హాస్పిటల్ ఫ్యామిలీ హెల్త్ కార్డ్, డెంటల్ కిట్‌లను అందజేశారు. వివిధ పాఠశాలకు చెందిన 30 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. జూనియర్ విభాగంలో మధురానగర్ జి.వి.ఎం.సి. హైస్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానం కైవసం చేసుకోగా, ద్వారకానగర రవీంద్ర భారతి స్కూల్ విద్యార్థులు ద్వితీయ స్థానాన్ని పొందారు. సీనియర్ విభాగంలో ప్రథమ స్థానం రవీంద్ర భారతి స్కూల్ కైవసం చేసుకోగా, మధురానగర్ జి.వి.ఎం.సి. హైస్కూల్ ద్వితీయ స్థానం లో నిలిచింది.

పంట రుణాలు పూర్తిగా రద్దు చేయాలి

విశాలాంధ్ర - కే.కోటపాడు: తుఫాను కారణంగా పల్లం మెట్ట భూముల్లో పెట్టిన వరి కూరగాయ పంటలు దెబ్బతిన్నాయని నష్టపోయిన రైతాంగానికి పూర్తిస్థాయిలో బ్యాంకు రుణాలు రద్దు చేయాలని చెరకు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేచలపు కాసుబాబు డిమాండ్ చేశారు. కే.కోటపాడు మండలంలో వేలాది ఎక రాలు వరి పూర్తిగా నేలమట్టం అయిపోయినా క్షేత్ర స్థాయిలో రెవెన్యూ వ్యవసాయ అధికారులు పరిశీలించలేదని అన్నారు. వాటితోపాటు చెరకు పంట కూడా దెబ్బతిందని అన్నారు.

టీడీపీ గెలుపు తథ్యం: సర్పంచ్

విశాలాంధ్ర - అరకులోయ: అరకు నియోజకవర్గంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ గెలుపు తథ్యమని సివేరి దొన్నుదొరకి అత్యధిక మెజారిటీ సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పెదలబుడు సర్పంచ్ పెట్టేది దాసుబాబు విజ్ఞప్తి చేశారు. అరకులోయలోని పెద్దలబుడు పంచాయతీ కార్యాలయంలో గురువారం క్లస్టర్, బూత్ లెవెల్ కేడర్‌తో సమావేశమై మాట్లాడారు. గిరిజనుల సేవే పరమా వధిగా సాగుతున్న దొన్నుదొర అభ్యర్థిగా ప్రకటించాలని ఇన్నా ళ్లుగా పార్టీ శ్రేణు లంతా ముక్త కంఠంతో కోరుకున్నా యని అది ఈరోజు నారా చంద్రబాబు నాయుడు, అచ్చెన్న, లోకేష్ ఆధ్వర్యంలో ఇన్చార్జిగా నియమించారన్నారు. ఇక బరిలో నిలవాల్సి ఉందని దానికోసం ప్రతి ఒక్కరూ కంకణం కట్టు కొని సైనికుల్లా పనిచేయాల్సి ఉంద న్నారు. ఈ కార్యక్ర మంలో బూత్ క్లస్టర్ లెవెల్ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు అండగా వైసీపీ: ఎమ్మెల్యే బాబురావు

విశాలాంధ్ర - యస్.రాయవరం: రాష్ట్రంలోనే బీసీలకు అండగా అన్న ప్రభుత్వం వైసీపీ అని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు అన్నారు. గురువారం మండలంలోని కొరుప్రోలు గ్రామంలో తన క్యాంప్ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పాయకరావుపేట నియోజకవర్గంలో టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేసిన పాదయాత్రకు ప్రజల నుండి ఎటువంటి స్పందన రాలేదని అన్నారు. పాదయాత్ర చేస్తూ వైసీపీ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందని విమర్శించడం దారుణమని టీడీపీ ప్రభుత్వం లోనే బీసీలకు న్యాయం జరగలేదని అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమంతో పాటు రాజకీయంగా బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని దానిని గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా వైసిపి అధ్యక్షుడు బొడ్డేటి ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ డివి. సూర్యనారా యణరాజు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా మత్స్యకార సహకార సంఘం చైర్మన్ మాతా గురునాథరావు, వైసిపి నాయకులు సీరం నరసింహమూర్తి, పోలిశెట్టి పెద ఈశ్వరరావు, జనపరెడ్డి శేషారత్నం, కసింకోట నీలేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి

విశాలాంధ్ర - పాయకరావుపేట: వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. మండలంలోని మంగవరం గ్రామంలో రూ.10లక్షలతో నిర్మించే సిసి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అలాగే మండలంలోని పెదరామభద్రాపురంలో రూ.40లక్షలతో నిర్మించిన సచివాలయాన్ని ప్రారంభించారు. అంతకుముందు నామవరం గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గొల్ల బాబూరావు మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, వైసీపీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు, జడ్పీటీసీ లంకా సూర్యనారాయణ, ఇసరపు తాతారావు, గూటూరు రామగోవిందు, దేవవరపు సత్యనారాయణ, దేవవరపు రాజేష్‌ఖన్నా, బి.శ్రీదేవి, పెనుమచ్చు నాగేశ్వరరావు, కోనే శివ, కోనే పుత్రరావు, గదుల లోవరాజు, బదే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ నోటిఫికేషన్లు ఏవి...: ఏఐవైఎఫ్

విశాలాంధ్ర - విశాఖ: రాష్ట్రంలో ఉద్యోగ నోట ిఫికేషన్ల కోసం లక్షలాది మంది నిరుద్యోగ యువత నిరీక్షి స్తున్నారని ఏఐ వైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.రాంబాబు అన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ గురజాడ విగ్రహం వద్ద ఏఐవైఎఫ్ విశాఖ సమితి ఆధ్వర్యంలో నిరుద్యోగులతో ఆందోళన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులు కొందరు తల్లిదండ్రులకు భారం కాలేక తనువు చాలించిన ఘటనలు వింటుంటే మనస్సు కలచి వేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రక్క రాష్ట్రాలకు, విదేశాలకు ఉద్యోగులను ఎగుమతి చేసేదిగా రాష్ట్రం మారిపోయిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ నెల 15న రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యలపై చర్చించాలని డిమాండ్ చేశారు. ఒక్కో నిరుద్యోగికి నెలకి 5 వేలు చొప్పున 52 నెలలుకు 2 లక్షల 60 వేలు ఇవ్వాల్సిందేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ ఉపాధ్యక్షులు యు.నాగరాజు, ఎన్.శ్రీనివాస్, కె.మధు, ప్రకాష్ పాల్గొన్నారు.

15న సైన్స్ ఫెయిర్

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల వద్ద ఈ నెల 15వ తేదీన మండల స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాశాఖాధికారులు ఎం.పాండురంగారావు, బి.దేముడమ్మలు తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 8 నుండి 10వ తరగతి చదువుచున్న విద్యార్థులు హాజరు కావాలన్నారు. మొదటి స్థానంలో ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా స్థాయికి పంపడం జరుగుతుందన్నారు.

ఆశ్రమ నిర్వహణ అధికారి సస్పెండ్

విశాలాంధ్ర - డుంబ్రిగూడ: మండల కేంద్రం డుంబ్రిగుడలోని బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి సంతోష్ గెడ్డలో దిగి మృతి చెందిన విషయం తెలిసిందే. విధి నిర్వహణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి నట్లుగా గుర్తించి గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కొండలరావు ఆదేశాల మేరకు ఆశ్రమ నిర్వాహణ అధికారి రాముకు సస్పెన్షన్ ఉత్తర్వులను అందించినట్లు మండల గిరిజన సంక్షేమ శాఖ సహాయ అధికారి మల్లికార్జున రావు తెలిపారు. ఈ సంఘ టనపై గురువారం ఆశ్రమ పాఠశాలలో సందర్శించిన ఆయన విద్యార్థి మృతికి గల కారణాలపై విచారించి నివేదికను ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు ఆయన తెలిపారు.

IN THE HONOURABLE COURT OF THE SPECIAL MAGISTRATE-VII AT VISAKHAPATNAM
C.C. No. 4828/2023

Between:
Parveen Sulthana, rep. by her GPA Holder Sri Mohammad Karimuddin ...Complainant
And:
Patnala Padmavathi ...Accused
To
Accused:
Smt. Patnala Padmavathi, W/o. Patnala Narasinga Rao,D.No:36-16-1/2 Kothareddy Kancharapalem Visakhapatnam-530 008

PROCLAMATION REQUIRING THE APPEARANCE OF ACCUSED

Whereas, the above-named complainant has filed the above matter against you for the offence punishable under Section 138 of N.I. Act. You have entered your appearance in the above matter by engaging an Advocate and trial has been commenced and concluded in the above matter and when the matter is posted for pronouncing Judgment, you have been continuously absent and there was no representation on your behalf. This proclamation is made as directed by the honourable Court. Therefore, you are hereby required to appear before the honourable on **18-12-2023** at **10:30 a.m.**, failing which you will be treated as an Absconder and the matter will be proceeded further in your absence.

(By Order of the Court)

M.V. SIVA SARMA, Advocate
Flat No. #402, Advaita Kutiram, North Extension, Seethammadhara, Visakhapatnam-530 013.

IN THE HONOURABLE COURT OF THE SPECIAL MAGISTRATE-VII AT VISAKHAPATNAM
C.C. No. 4830/2023

Between:
Mohammad Karimuddin ...Complainant
And:
Patnala Naresh Kumar ...Accused
To
Accused:
Patnala Naresh Kumar, S/o. Patnala Narasinga Rao, D.No: 36-16-1/2, Kothareddy Kancharapalem Visakhapatnam-530 008

PROCLAMATION REQUIRING THE APPEARANCE OF ACCUSED

Whereas, the above-named complainant has filed the above matter against you for the offence punishable under Section 138 of N.I. Act. You have entered your appearance in the above matter by engaging an Advocate and trial has been commenced and concluded in the above matter and when the matter is posted for pronouncing Judgment, you have been continuously absent and there was no representation on your behalf. This proclamation is made as directed by the honourable Court. Therefore, you are hereby required to appear before the honourable on **18-12-2023** at **10:30 a.m.**, failing which you will be treated as an Absconder and the matter will be proceeded further in your absence.

(By Order of the Court)

M.V. SIVA SARMA, Advocate
Flat No. #402, Advaita Kutiram, North Extension, Seethammadhara, Visakhapatnam-530 013.

మహారాజశ్రీ యలమంచిలి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 15/2022

బిట్వీన్:
పారువల్లి నవీనాదేవి @ పారుపల్లి వెంకట నవీనాదేవి ....వాది
అండ్
మొగలతుర్తి కనకాచారి ....ప్రతివాది
టు
మొగలతుర్తి కనకాచారి S/O నారా యణ మూర్తి, హిందూ, వయస్సు 45 సం.లు వ్యాపారం, డో.నెం.1-1, పెద పాడు విలేజ్, తిమ్మరాజు పేట, అచ్యుతా పురం మండలం విశాఖపట్నం జిల్లా.

పై నెంబరు దావాలో శ్రీ కోర్టు వారు పంపిన సమన్లు మీరు అందు కోన ందున సదరు కోర్టు వారు మీ హాజరు నిమిత్తం 20-12-2023 తేదీకి వాయి దా వేసి యున్నారు. కావున ఆ రోజు ఉ. 10:30 ని.లకు మీరు స్వయ ంగా గాని లేక మీ తరపున లాయరు గారు గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్ష మందు పై దావా తీర్మానించబడును.

బి.వి.ఎస్.కె.విశ్వనాథం
అడ్వకేట్, అనకాపల్లి

16న సహాయ ఉపకరణాల పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ఈనెల 16వ తేదీ శనివారం జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులకు స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో సహాయ ఉపకరణాలు అందజేయడం జరుగుతుందని విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు జెవిబి జగదీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయ, సాధికారత (దివ్యాంగన్) శాఖ మంత్రి ఎ.నారాయణస్వామి, అనకాపల్లి ఎం.పి. డా. బి.వి.సత్యవతి పాల్గొంటారన్నారు. ఉ.9-00 గంటలకు భారత ప్రభుత్వముచే గుర్తించబడిన ప్రముఖ కృత్రిమ అవయముల తయారీ కేంద్రం (ఆలిమ్ అండ్ కో) హైదరాబాదు వారి ద్వారా సహాయ ఉపకరణముల ఉచిత సరఫరా చేయడం జరుగుతుందన్నారు.

కొత్తకోటలో రోడ్డు వెడల్పుకు శ్రీకారం

విశాలాంధ్ర - రావికమతం: గత కొన్నిరోజులుగా ఆగిన కొత్తకోట మెయిన్ రోడ్డు విస్తరణ పనులు గురువారం మొదలు పెట్టారు. ముందుగా పంచాయతీ కార్యాలయం నుంచి మొదలు పెట్టి పోలీసుస్టేషన్ వరకు వున్న షాపులు ముందు వున్న ఆక్రమణలు ఈఓ కృష్ణ మోహన్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది తొలగించారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వ్యాపారులు సహకరించారు. మిగతా వ్యాపారులు, యజమానులు సహకరించాలని కోరారు. కొత్తకోట పెట్రోల్ బంక్ నుంచి అర్లీ బర్డ్ స్కూల్ వరకు అటు 30 అడుగులు ఇటు 30అడుగులు మేర రోడ్డు విస్తరిస్తునట్లు సర్పంచ్ లోవరాజు, ఉప సర్పంచ్ దేవా, డీసీఎంస్ డైరెక్టర్ సత్యదేవ్ తదితరులు తెలిపారు.

18 వరకు పంట నష్టం వివరాల నమోదు

విశాలాంధ్ర - వి.మాడుగుల: ఈ నెల 18వరకు పంట నష్టం వివరాలు నమోదుకు ఆఖరి తేదీ అని మాడుగుల మండల వ్యవసాయాధికారి వాసుదేవరావు తెలిపారు. గురువారం మండలంలోని పొంగలిపాక, ఆవురువాడ, గొటివాడ గ్రామాల్లో జరుగుతున్న పంట నష్టం వివరాల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మిచాంగ్ తుపాన్ ప్రభావం వల్ల నష్టపోయిన పంటల వివరాలను ఈ నెల 18వ తేదీ లోపు సేకరించి ప్రభుత్వానికి తుది నివేదిక పంపించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్బికే సిబ్బంది గంగాభవానీ, స్వప్న, శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

బాలికల వసతి గృహాల్లో భద్రత కల్పించాలి

విశాలాంధ్ర - హుకుంపేట: బాలికల వసతి గృహాల్లో ఎటువంటి అల్లర్లు లేకుండా కట్టుదిట్టమైన భద్రతను అధికారులు కల్పించాలని ఎంపిపి కూడా రాజుబాబు అన్నారు. మండ ల కేంద్రాంలోని స్థానిక ప్రభుత్వ కళా శాల బాలికల వసతి గృహాల్లో గురు వారం ఆయన స్థానిక అధికారులతో కలిసి సందర్శించారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఓ విద్యార్థిని గర్భం దాల్చిన విషయం తెలిసిందే ఈ విషయంపై స్థానిక వార్డెన్, విధ్యార్థులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వసతి గుహాల్లో వార్డన్ సరి గ్గా అందుబాటులో ఉండటం లేదని, సమాచారం, వసతి గుహాల్లో పరిశు భ్రత లేకపో వడంతో ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గుహా ల్లో పరిసరాల పరిశుభ్రతతో పాటు, వసతి గుహాల్లో ఎవరికి ప్రవేశం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యుటి డీఈవో సోమేలి చెల్లయ్య,ఎంఈవో 2 ఈశ్వరరావు, కళాశాల వార్డెన్ కన్యకుమారి పాలోన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - మారేడుమిల్లి: మండలంలోని పాములేరు పంచాయతీ పరిధిలో కుట్రవాడ గ్రామంలో ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. సంఘటనకు సంబంధించిన వివరాలను మారేడుమిల్లి ఎస్సై రాము తెలియజేశారు. గురువారం గ్రామస్తులు మారేడుమిల్లి పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇవ్వడంతో వెంటనే సంఘటన ప్రాంతాన్ని పరిశీలించామన్నారు. ఆత్మహత్య చేసుకున్న వ్యక్తిది కృష్ణా జిల్లా ముదినేపల్లి పరిధిలోని బొమ్మినంపాడు గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించామన్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తరలించమన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

తక్షణమే హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

విశాలాంధ్ర- పెదబయలు: మండలంలో లక్ష్మీపేట పంచాయితీ కిలుములు బల్లపురాయి గ్రామాలలో నెల రోజులు పాప కడుపు పొంగి శ్వాస ఆడక మృతి చెందిందని కిల్లుడు అబ్బాయి దొర భార్య గున్నమ్మ తెలిపారు. వంతల రాంబాబు భార్య పుష్పలమ్మలకు చెందిన పాప మృతి చెందింది. కోరభు సూర్యనారాయణ, భార్య జోష్ణ నాలుగు నెలల బాబు చనిపోవడం జరిగిందని ముంచంగి శ్రీను, భార్య నీలమ్మలకు చెందిన నాలుగు నెలలు బాబు మృతి చెందారు. ఇలా పంచాయతీ మొత్తం నాలుగు నెలల లోపు పసికందులు 16 మంది చిన్నారులు మరణించడంతో కుటుంబీకులు కన్నీరు మున్నేరు అవుతున్నారు. కొన్ని గ్రామాల్లో చిన్నపిల్లలు చర్మవ్యాధులతో బాధపడుతున్నారు. వెంటనే హెల్త్ ఎమర్జన్సీ ప్రకటించాలని సర్పంచ్ అశోక్ డిమాండ్ చేశారు.

ఇంధన వనరులను ఆదా చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: భావితరాల అవసరాల దృష్ట్యా ఇంధన వనరులను వృధా చేయరాదని, ఒక యూనిట్ విద్యుత్ ఆదా చేస్తే రెండు యూనిట్లను ఉత్పత్తి చేసిన వారమవుతామని ఏపీఈపీడీసీఎల్ సిఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి అన్నారు. జాతీయ విద్యుత్ పొదుపు వారోత్సవాలను పురస్కరించుకొని సిఎండి విద్యుత్ పొదుపు కు సంబంధించిన బ్యానర్లు, కరపత్రాలు, గోడపత్రికలను గురువారం సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యుత్ పొదుపును తప్పనిసరిగా పాటించాలని వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని 11 జిల్లాల్లో విద్యుత్ పొదుపు వారోత్సవాలను డిసెంబర్ 14 నుంచి 20 వరకు పెద్దఎత్తున నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యుత్ పొదుపు పై అవగాహనా ర్యాలీలు, కళా ప్రదర్శనలు, పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు, కళాశాల విద్యార్థులకు సదస్సులు నిర్వహించాలని సర్కిల్ ఎస్ఈ లకు ఆదేశాలిచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బి రమేష్ ప్రసాద్, డి చంద్రం, ఏవివి సూర్య ప్రతాప్, సిజిఎం లు ఓ సింహాద్రి, ఎస్ మసిలామణి, అచ్చి రవికుమార్, డి సుమన్ కళ్యాణి, ఎస్ఈ ఎల్ మహేంద్రనాద్ పాల్గొన్నారు.

సంక్షోభం దిశగా విద్యా, ఉపాధి రంగాలు

విశాలాంధ్ర - చోడవరం: పాలకుల విధానాలతో విద్యా, ఉపాధి రంగాలు సంక్షోభంలో పడ్డాయని, దీనిపై విద్యార్థులు - యువజనుల కర్తవ్యాలు అనే అంశంపై పి.డి.ఎస్.ఓ, ఎన్. వై.ఎస్. ఆధ్వర్యంలో డిసెంబర్ 22న నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని విద్యార్థి సంఘ నాయకులు కోరారు. ఈ మేరకు చోడవరం బస్సు కాంప్లెక్స్ వద్ద గురువారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.ఓ జిల్లా కో కన్వీనర్ ఎ.మౌనిక మాట్లాడుతూ విద్యారంగాన్ని భ్రష్టు పట్టించే నూతన జాతీయ విద్యా విధానం - 2020 రద్దు చేసి, పాఠశాల విలీనాన్ని తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రాజేష్, శ్రీ హరి, మిత్ర, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు కాంగ్రెస్ మద్దతు

విశాలాంధ్ర - నక్కపల్లి: మండలంలో గురువారం ఐసిడియస్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేపడుతున్న ధర్నాలో భాగంగా వారి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కారించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు మేడేటి శంకర్ మద్దతు పలికారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. వారికి ఇవ్వాల్సిన వేతనాలు చెల్లించడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఓ సాధారణ డ్వాక్రా మహిళను ఎమ్మెల్సీగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందిందన్నారు.

గంపల చినరాజుకు ఘన సన్మానం

విశాలాంధ్ర - పాయకరావుపేట: ఇటీవల హైదరాబాదులో జరిగిన మాదిగల విశ్వరూప మహాసభకు పాయకరావుపేట నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలను బస్సుల్లో, రైళ్ళలో తరలించిన ఎంఆర్‌పిఎస్ పాయకరావుపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి గంపల చినరాజును ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా గంపల చినరాజు మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటు కట్టుమూరి మంగరాజు, కొల్లి చిన అప్పారావు, ఎలక మల్లిబాబు, కాకినాడ కనేకేశ్వరరావు, చెవ్వేటి అప్పారావు, చెవ్వేటి నాగరాజు, చెవ్వేటి సోమరాజు, ఏడిద సురేష్, రాజు, కమల, చంటిరాజు తదితరులు పాల్గొన్నారు.

1036వ రోజుకు ఉక్కు దీక్షలు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం, విశాఖ ఉక్కు అమ్మకాన్ని ఆపాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు 1036వ రోజుకు చేరుకున్నాయి. బ్లాస్ట్ ఫర్నేస్ కార్మికులు కూర్చున్న దీక్షా శిబిరంలో పోరాట కమిటీ చైర్మన్ డి ఆదినారాయణ, పోరాట కమిటీ నాయకులు, కారు రమణ, యు.రామస్వామి, చిత్రాడ సన్యాసిరావు, గుర్తింపు యూనియన్ అదనపు ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జె.రామకృష్ణలు పాల్గొన్నారు. కేంద్రం ఇప్పటికైనా కళ్ళు తెరిచి విశాఖ ఉక్కు అమ్మకాన్ని ఆపేస్తున్నామని చెప్పాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో డిపార్ట్మెంట్ నాయకులు దాసరి శ్రీనివాస్, సైన్ బాబు, సాయిరాం, కొణతాల శ్రీను, తనబుద్ధి గోపి, మంత్రి రవికిరణ్, వేణు, వీరాస్వామి, కె.మధు పాల్గొన్నారు.

మృతి చెందిన పోలీసు కుటుంబాలకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: మృతి చెందిన పోలీసు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ తెలిపారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఏఎస్సై 942 జి.భీమా వెంకటరమణ చోడవరం పోలీస్ స్టేషన్ పనిచేస్తూ అనారోగ్య కారణాలతో మరణించారు. వీరి కొడుకు వెంకటేష్‌కు ఫ్లాగ్ ఫండ్ నుండి రూ.25,000/- నగదు చెక్కును జిల్లా ఎస్పీ అందజేశారు. మహిళ పీసీ (2621) డి.దుర్గ భవాని నక్కపల్లి పోలీస్ స్టేషన్ పని చేస్తూ మృతి చెందారు. ఆమె తల్లి చందక రాధకి ఫ్లాగ్ ఫండ్ నుండి రూ.25,000 నగదు చెక్కును జిల్లా ఎస్పీ అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయభాస్కర్, ఏ.ఓ బి.శారద, జూనియర్ అసిస్టెంట్ వరలక్ష్మి పాల్గొన్నారు.

పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: మండలంలోని పలు పాఠశాలల్లో గురువారం మండల విద్యాశాఖ అధికారి కె.కృష్ణమూర్తి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. తొలుత అత్యంత మారుమూల ప్రాంతాలైన కెందుగూడ, ముక్కిపుట్, సిర్లిమెట్ట, దిగువకుమడ, చీపురుగొంది, కుమడ, డెంగగూడ, పిట్టగెడ్డ మొదలగు ఎంపీపీ పాఠశా లల్లో ఆయన పర్యటించారు. ఆయా పాఠశాలల్లో సందర్శించి కార్డులను పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ఉత్తమ బోధన అందించాలన్నారు. ఈ తనిఖీల్లో సిఆర్పిలు పాల్గొన్నారు.

ఇండస్ హాస్పిటల్‌ను తనిఖీ చేసిన జీవీఎంసీ కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జివిఎంసి జోన్-4 పరిధి కెజిహెచ్ హాస్పిటల్ దిగువన గల ఇండస్ హాస్పిటల్ భవనంలో గురువారం ఉదయం అగ్ని ప్రమాదం జరిగిందని జివిఎంసి కమీషనర్ సిఎం.సాయికాంత్ వర్మ గురువారం హాస్పిటల్‌ను సందర్శించి తనిఖి చేశారు. ఈ అగ్ని ప్రమాదం ఎలా జరిగిందని వివరాలను సంబంధిత హాస్పిటల్ నిర్వాహకులను, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్, రీజనల్ ఫైర్ ఆఫీసర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఇండస్ హాస్పిటల్ మొదటి అంతస్తులో గల లేప్రోస్కపిక్ ఆపరేషన్ థియేటర్ నందు సుమారు 11.20 నిమిషాలకు ఎలక్ట్రికల్ పేనెల్ బాక్స్ వద్ద ఒక్క సారిగా పొగలు చిమ్మి అగ్ని ప్రమాదం సంభవించిందని అప్పుడే ఒక ఆపరేషన్ పూర్తి చేసి వచ్చానని గాస్ట్రో ఏంట్రాలజి సర్జన్ డాక్టర్ ఎస్.శ్రీధర్ కమీషనర్ కు వివరించారు. ఒక రోజు ముందే ఫైర్ మోక్ డ్రిల్ కూడా నిర్వహించామని డాక్టర్ తెలిపారు. అప్పటికి హాస్పిటల్ నందు 46 మంది చికిత్స పొందుతుండగా వారిని సురక్షితగా విజేత, మెడికవర్ హాస్పిటల్ కు చికిత్స కొరకు తరలించడం అయినదన్నారు. పొగలు ఎక్కువగా రావడం వలన వెంటిలేషన్ లేనందున కొంత ఇబ్బంది ఏర్పడిన 45 నిమిషాలలోనే సత్వర చర్యలు అగ్ని మాపక సిబ్బంది ద్వారా చేపట్టడమైనదని డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఎస్.రేణుకయ్య, రీజినల్ ఫైర్ ఆఫీసర్ హనుమంతరావు కమీషనర్‌కు వివరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జివిఎంసి కార్య నిర్వహణాధికారి పి.వి.వి. సత్యనారాయణ రాజు, ఇ.ఇ. సంతోషి, ఎ.సి.పి. వినయ్ ప్రసాద్, ఎ.ఎం.ఒ.హెచ్. డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న బ్యాగ్ అప్పగింత

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మహిళ పోగొట్టుకున్న విలువైన బ్యాగును గంటల వ్యవధిలో చేధించి తిరిగి ఆమెకు అందించిన విశాఖ నగర పోలీసులను, ఆటో డ్రైవర్‌ను నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఏ. రవిశంకర్ అభినందించారు. బుధవారం సాయంత్రం సుమారు 04.30 గంటల సమయంలో కే.భారతి అనే మహిళ భీమిలి నగరంపాలెం నుంచి ఎం.వీ.పీ సర్కిల్ వరకు ఒక పాసింజర్ ఆటో ఎక్కింది. సర్కిల్ వద్ద ఆటో దిగే సమయంలో తనతో పాటు తెచ్చిన బ్యాగును తీసుకోవడం మర్చిపోయి, కొంత సమయం తరువాత ఆమె బ్యాగును మర్చిపోయినట్లు గుర్తించి చుట్టుప్రక్కల ఆటో కోసం వెతుకగా కనవడకపోవడంతో ఎం.వి.పి క్రైమ్ పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఆ బ్యాగులో 5 తులాల బంగారు ఆభరణాలు, 50 గ్రాముల వెండి వస్తువులు, 18,000 నగదు ఉన్నాయని తెలిపారు. తక్షణం స్పందించి, వారు తెలిపిన వివరాలు ఆధారంగా డీ కోట్స్ కానిస్టేబుల్ పీసీ 1632 పి.హరి, అప్పుఘర్ ఆటో స్టాండ్‌లో ఉండే దూడ సత్యనారాయణ అనే ఒక ఆటో డ్రైవర్ సహాయంతో సదరు ఆటోను కనిపెట్టారు. సదరు ఆటో డ్రైవర్ ఆర్.కొండలరావు అలియాస్ రాజు కూడా స్వచ్ఛందంగా బ్యాగ్ ను అప్పగించడానికి వస్తున్నట్లు తెలిపారు. గురువారం సాయంత్రం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ ఏ.రవి శంకర్ చేతుల మీదుగా బాధితురాలికు ఆమె బ్యాగును అందజేశారు. బ్యాగ్ కనిపెట్టడంలో ప్రతిభ కనబర్చిన ఎం.వి.పి డీ కోట్స్ కానిస్టేబుల్ పి.హరి ని మెరిట్ సర్టిఫికెట్ ఇచ్చి అభినందించారు. అదేవిదంగా బ్యాగును కనిపెట్ట డంలో సహాయం చేసిన సత్యనారాయణని, స్వచ్ఛం దంగా బ్యాగును అప్పగించిన రాజుని ప్రత్యేకంగా అభినందించి, క్యాష్ రివార్డ్‌లు సీపీ అందజేశారు.

కాఫీ రైతులను దళారులను నమ్మి మోసపోవద్దు

విశాలాంధ్ర -పెదబయలు: మండలంలో గల కాఫీ రైతులందరూ పండించిన కాపీ పంటను జిసిసి సంస్థకు విక్రయించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని గిరిజన సహకార సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జి.సురేష్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం గిరిజన సహకార సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పెదబయలు మండలంలో పర్యటించి మండల కేంద్రంలో గల జిసిసి బ్రాంచ్ కార్యాలయాన్ని పరిశీలించారు. సీకారి పంచాయతీ లబ్బూరి గ్రామంలో కాఫీ రైతులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక అవగాహన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గిరిజన సహకార సంస్థ గిరిజనుల కోసమే కార్పోరేషన్ ఏర్పడిందని గిరిజనులు గిరిజన సహకార సంస్థ సేవలను సద్వినియోగం చేసుకొని మీరు పండించిన పంటలను సహకార సంస్థకు విక్రయించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. కాఫీ రైతులు పండించే కాపీ పంటలతో పాటు వివిధ పసుపు, రాజ్మా, చింతపండు తదితర పంటలను జిసిసి కొనుగోలు చేస్తుందని రైతులందరూ సంస్థకు విక్రయించాలని ఆయన సూచించారు. గిరిజన సహకార సంస్థ పర్చుమెంట్ కాఫీ దర 280రూ, చెర్రీ కాఫీ ధర 145రూ ప్రకటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ పాడేరు జి సి డి ఎం డిప్ప సింహాచలం, కాఫీ కొనుగోలు సీనియర్ మేనేజర్ టి.శ్రీనివాస్, పెదబయలు జిసిసి మేనేజర్ వి.గాసి, ముంచంగిపుట్ మండల జిసిసి మేనేజర్. చెట్టి మోహన్ రావు, పెద్దబయలు అకౌంటెంట్ దినకుమారి, పెదబయలు గ్యాస్ గోదాం మేనేజర్ పి.చంద్రశేఖరరావు, పెదబయలు మండల డిఆర్ డిపో సేల్స్ మేన్లు రెడ్డి సత్యనారాయణ, త్రినాథ్, చిరంజీవి, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె

విశాలాంధ్ర - రావికమతం: న్యాయపరమైన సమస్యలు పరిస్కారం కోసం సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో పాటు సచివాలయం సిబ్బందికి బాధ్యతలు అప్పగిస్తే సహించేదిలేదని ప్రాజెక్ట్ అధ్యక్షురాలు వరలక్ష్మి, కార్యదర్శి సత్యవేణి ఆగ్రహం వ్యక్తం చేసారు. అంగన్వాడీ సమస్యల పరిష్కారం కోరుతూ మండల కేంద్రం ఐసిడిఎస్ కార్యాలయం సమీపంలో రెండవ ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మె మూడవరోజుకు చేరింది. ఈ సందర్భంగా సిబ్బంది మోకాళ్ళు పై నిలిచొని నిరసన తెలిపారు. సమ్మె చేస్తున్న శిబిరం వద్దకు జన సేన పార్టీ నాయకులు వచ్చి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ పరిధిలో అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



ముంచింగిపుట్టు: మండల కేంద్రంలో గల ఐసిడిఎస్ కేంద్ర ఆవరణంలో ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో అంగన్వాడీలు మూడవరోజు దీక్షలు కొనసాగించారు. దీక్ష శిబిరంలో మోకాళ్ళతో నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్య క్రమానికి గిరిజన సంఘం, వెలుగు వివోలు సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం సిఐటియు మండల కార్యదర్శి కె.శంకర్రావు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని ఓవైపు అంగన్వా డీలు సమ్మె బాటలో ఉంటే మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా అంగన్వాడి కేంద్రాల నిర్వహణ బాధ్యత సచివాలయ ఉద్యోగులకు అప్ప గించడం దుర్మార్గపు చర్య అని ఆయన మండి పడ్డారు. అంగన్వాడి సంఘం గౌరవ అధ్యక్షులు సత్య వతి, అధ్యక్షులు పార్వతి, కార్యదర్శి ఈశ్వరమ్మ, కాం తమ్మ, సుజాత, మౌలమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

జీకేవీధి: తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక దీక్షలు గురువారం మూడో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా సిఐటియు అల్లూరి జిల్లా సయా కార్యదర్శి గడుతూరి సత్యనారాయణ మాట్లాడుతూ మూడు రోజులుగా అంగన్వాడీలు నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం కనీసం స్పందించలేదన్నారు. ఈ కార్యక్రమంలో టీడిపి మండల తెలుగు యువత అధ్యక్షులు ముర్ల కోటేశ్వరరావు, మండల అధ్యక్షులు ముక్కలి రమేష్, మాజీ జెడ్పిటిసి గంట నళినికృష్ణ పాల్గొన్నారు.

కూనవరం: రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు చేస్తున్న సమ్మె మూడో రోజుకు చేరింది. అంగన్వాడీలు బస్టాండ్ సెంటర్లో వంటా వార్పు చేసి తమ నిరసనను తెలిపారు. వారికి మద్దతుగా మండలంలోని సీపీఎం నాయకులు ప్రజా ప్రతినిధులు నిలిచారు. ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే అంగన్వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య, సీపీఎం పార్టీ జిల్లా నాయకులు మేకల నాగేశ్వరావు, సీపీఎం మండల కార్యదర్శి పాయం సీతారామయ్య,తాళ్లూరి శ్రీనివాసరావు,యూ. టీ. ఎఫ్ నాయకులు అనిగే నాగేశ్వరావు, కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్యలో నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ వేడుకలు

విశాలాంధ్ర-గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ గోపాలపట్నం శాఖ ఆదిత్య డిగ్రీకళాశాలలో నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ కె. మురలీ మోహన్‌రావు పేర్కొన్నారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ డే జరిగింది. జ్యోతి ప్రజ్వలన ప్రార్ధనా గీతంతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ కె. మురలీ మోహన్ రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము భారతదేశం డిసెంబర్ 14న నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ డే పాటిస్తున్నామన్నారు. ఇంధన ప్రాముఖ్యత గూర్చి వివరించారు. కార్యక్రమంలో పి.ఎ.వి.యస్. గణేష్, ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ ఎన్. శేషా రెడ్డి, సెక్రటరీ డా ఎన్.సుగుణా రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డా .ఇ. వి.ఎల్. నాయుడు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె.ఇం ద్రనీల్, ఫిజిక్స్ హెచ్.ఓ.డి. ఐ.శ్రీవాణి పాల్గొన్నారు.

సచివాలయాలకు ఆట వస్తువులు పంపిణీ

విశాలాంధ్ర - రావికమతం: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆట వస్తువులను మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం పలు గ్రామాల సచివాలయ సిబ్బందికి ఎంపిపి పైలరాజు చేతుల మీదుగా అందజే శారు. ఈ సందర్భంగా ఎంపీపీ పైల రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా అన్ని సచివాలయ పరిధిలో ఉన్న ఆసక్తి గల క్రీడాకా రులను ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములను చేయడం జరిగిందన్నారు. మండలంలో 22 సచివాలయా లకు పలు క్రీడలకు సంబంధించి కిట్లు అందించారు. ఈ పోటీలను ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ పోటీలు డిసెంబరు 15 నుంచి ఫిబ్రవరి మూడో తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జగన్నాధరావు, పార్టీ అధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మి నాయుడు, ఎంపీడీవో వెంకన్నబాబు, డీసీఎంస్ డైరెక్టర్ సత్యదేవ్, గంట ఈశ్వ రరావు, కవగుంట సర్పంచ్ దాసరి వరహాలు పాల్గొన్నారు.

క్రీడలను ప్రోత్సహించేందుకే ఆడుదాం ఆంధ్ర

విశాలాంధ్ర - మాకవరపాలెం: క్రీడలను మరింత ప్రోత్సహించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మాకవరపాలెం ఎంపీపీ సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా గురువారం సచివాలయ సిబ్బందికి ఆటల పోటీలకు సంబంధించిన కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీతామహాలక్ష్మి, వైయస్సార్ సీనియర్ నాయకుడు పెట్ల భద్రాచలం సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పోలిపాడ్యమి పూజలు

విశాలాంధ్ర - వి.మాడుగుల: మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి వారి దేవాలయంలో పోలి పాడ్యమి సందర్భంగా నిర్వాహకు రాలు శ్రీదేవి ఆధ్వర్యంలో గురు వారం తెల్లవారుజాము నుండి భారీ స్థాయిలో భక్తులు అమ్మవారిని దర్శించికొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రికి దేవాలయంలో పారాయణం చేశారు. మహిళలు సామూహిక కుంకుమపూజాలు చేసారు.

అనూష దేవికి ప్రశంసల వెల్లువ

విశాలాంధ్ర - చింతపల్లి: వైకాపా మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి కి ప్రజా ప్రతినిధులతో పాటు స్థానిక ఎంపీడీవో ఆశాజ్యోతి ఆధ్వర్యంలో మండల పరిషత్ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు సమిష్టిగా పుష్పగుచ్ఛాలు అందించి ప్రశంసల జల్లు కురిపించారు. ఈ సందర్భంగా ఆమెను దుస్సాలువతో సత్కరించారు. అనంతరం ఎంపీడీవో ఆశాజ్యోతి మాట్లాడుతూ చిన్న వయసులోనే రాజకీయంగా రాణించి ఎంపీపీగా ప్రజలకు నిష్పక్షపాతంగా సేవ చేస్తున్న అనూష దేవిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి మహిళా విభాగంలో రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం శు భ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపీటీసీ సభ్యురాలు దాసరి ధారలక్ష్మి, చిందాడ జయలక్ష్మి, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, ఈవోపీఆర్డి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవకతవకలకు పాల్పడితే చర్యలు

విశాలాంధ్ర - సీలేరు: అల్లూరి జిల్లాలో అంగన్వాడి, సివిల్ సప్లై, మధ్యాహ్న భోజన పథకం, ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌లో అవకతవకలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాపరెడ్డి హెచ్చరించారు. ఆయన గురువారం జీకే విధి మండలం సీలేరు సమీపంలో ఉన్న ఏపీ గురుకుల పాఠశాలను ముందుగా సందర్శించారు. విద్యార్థులకి వంటలు చేస్తున్న కిచెన్ కు వెళ్లి అక్కడ వండుతున్న ఆహార పదార్థాలను స్వయంగా తనిఖీ చేశారు. అప్పటికే వండిన అన్నము వార్చడాన్ని గమనించిన ఆయన కుక్కలకి పిలిచి ఇలా చేయడం వల్ల పోషకాలు బయటకు పోతాయని గంజి బయటకు పోకుండా అట్టేసెర అన్నము తయారు చేయాలని ఆదేశించారు. కూరలు తదితరహార పదార్థాలు రుచికరంగా తయారుచేసి విద్యార్థులకు మెనూ సక్రమంగా అమలు చేయాలని ప్రిన్సిపాల్ బుచ్చిబాబుకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీకే వీధి డిప్యూటీ తహశీల్దార్ కుమారస్వామి, ఆర్ఐ మహదేవ్, జీకే వీధి సివిల్ సప్లై అధికారులు, ఎంపిటిసి పిల్ల సాంబమూర్తి, సర్పంచ్ దుర్గో, ఉప సర్పంచ్ కే. వల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌లోకి కొత్త కియా సోనెట్ వరల్డ్ ప్రీమియర్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ప్రముఖ మాస్ ప్రీమియం కార్ల తయారీ సంస్థ కియా, భారతదేశంలో మొట్టమొదటిగా అత్యధికంగా అమ్ముడవుతున్న రెండవ ఆవిష్కరణ ది న్యూ సోనెట్ యొక్క కొత్త అవతార్ పరిచయం చేసినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇది 10 స్వయంప్రతిపత్త లక్షణాలతో ఏడీఎస్‌ఈ ని ప్యాక్ చేస్తుందని, వీటిలో ఫ్రంట్ కొలిజన్ అవాయిడెన్స్ అసిస్ట్ లీడింగ్ వెహికల్ డిపార్చర్ అలర్ట్ లేన్ ఫాలోయింగ్ అసిస్ట్ ఉన్నాయన్నారు. కియా ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సిఈఓ తే-జిన్ పార్క్ వివరాలు వెల్లడించారు.

టాలీ ప్రైమ్ 4.0 ని విడుదల చేసిన టాలీ సొల్యూషన్స్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: చిన్న, మధ్య తరహా పరిశ్రమల యొక్క నిరంతరం అభివృద్ధి చెందుతున్న అవసరాలను పరిష్కరించడానికి, భారతదేశపు ప్రముఖ వ్యాపార నిర్వహణ సాఫ్ట్‌వేర్ ప్రదాత అయిన టాలీ సొల్యూషన్స్, ఈరోజు టాలీ ప్రైమ్ 4.0 ను అంతర్జాతీయంగా విడుదల చేసినట్లు ప్రకటించింది. రాబోయే 2-3 సంవత్సరాల్లో తన కస్టమర్ బేస్‌లో 50 శాతం వృద్ధిని, 40 శాతం సిఏజీఆర్ ని సాధించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుందని ఈ ఆవిష్కరణ పై టాలీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సౌత్ జోన్ జనరల్ మేనేజర్ భువన్ రంజన్ చెప్పారు.

21న టిడ్కో గృహప్రవేశాలకు సన్నాహాలు : మంత్రి అమర్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : పేదవాడి సొంత ఇంటి కల నిజం కాబోతోంది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన టిడ్కో ఇళ్ల గృహ ప్రవేశాలకు సమయం ఆసన్నమైంది. అనకాపల్లి నియోజకవర్గంలో సుమారు 2,744 టిడ్కో గృహాల నిర్మాణం పూర్తయి గృహప్రవేశాలకు సిద్ధంగా ఉన్నాయి. వీటిని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ గురువారం పరిశీలించారు. స్థానిక సత్యనారాయణపురం జగనన్న కాలనీలో నిర్మితమైన ఇళ్ళు నాణ్యతతో పాటు, సుందరంగా ఉన్నాయని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. ఇక్కడి నివాసం ఉండే వారి రాకపోకలకు అనువైన రోడ్లతో పాటు, మురుగు నీటిని శుభ్రపరిచే ట్రీట్మెంట్ ప్లాంటు, కాలనీ అంతట వీధిలైట్ల ఏర్పాటుచేసి కాలనీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ కాలనీలో మూడు విభాగాలలో ఇళ్ళు నిర్మించారు. 300 ఎస్.ఎఫ్.టి. కలిగిన 2,296 గృహాలను లబ్ధిదారులకు ఉచితంగా ఇవ్వనున్నారు. ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల 55 వేల రూపాయలు ఖర్చవుతుంది. ఈ మొత్తాన్ని ప్రభుత్వ సబ్సిడీ కింద అందిస్తోంది. అలాగే 7 లక్షల 50 వేల రూపాయల విలువైన 365 ఎస్.ఎఫ్.టి. కలిగిన ఇళ్లను 96 మంది లబ్ధిదారులకు కేటాయించారు. ఇందులో 25 వేల రూపాయలు లబ్ధిదారుల వాటా కాగా, మూడు లక్షల 15 వేల రూపాయలు లబ్ధిదారులు రుణముగా చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన నాలుగు లక్షల 15 వేల రూపాయలను ప్రభుత్వం సబ్సిడీగా అందజేస్తోంది. కాగా 8 లక్షల 50 వేల రూపాయల విలువైన 430 ఎస్.ఎఫ్.టి. కలిగిన ఇళ్లను 352 మంది లబ్ధిదారులకు కేటాయించారు. ఇందులో లబ్ధిదారుడు తన వాటాగా 50 వేల రూపాయలు చెల్లించవలసి ఉంటుంది. మూడు లక్షల 65 వేల రూపాయలను లబ్ధిదారుడు రుణ రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన 4,40,000 రూపాయలను ప్రభుత్వం సబ్సిడీగా అందజేస్తుంది. ఈ ఇళ్లను పరిశీలించిన అనంతరం మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ. ఈ కాలనీలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించి లబ్ధిదారులతో గృహప్రవేశం చేస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన రోజున గృహ ప్రవేశాల కార్యక్రమం నిర్వహించ నున్నామని తెలియజేశారు. పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చాలన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయం సాకారం కావడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. అన్ని హంగులతో కాలనీ నిర్మించిన అధికారులను సిబ్బందిని మంత్రి అమర్నాథ్ అభినందించారు.

కార్మికులను నట్టేట ముంచుతున్న ఉక్కు యాజమాన్యం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : ఉక్కు కార్మిక వర్గాన్ని ఉక్కు, యాజమాన్యం నట్టేట ముంచుతున్నాయని ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. యూనియన్ కార్యాలయంలో గురు వారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటక్ గుర్తింపులో ఉన్నప్పుడు సాధించిన కార్మిక ఆర్థిక ప్రయోజనాలకు నేడు మంగళం పాడుతున్నారని ఆరోపించారు. ఓ పక్క ప్లాంట్ పరిరక్షణకు, మరో పక్క కార్మిక సంక్షేమం కోసం ఇంటర్ ఎనలేని కృషి చేస్తుందన్నారు. యాజమాన్యం చేసే తప్పిదాలను గర్తింపులో ఉన్న ఏఐటీయూసీలు ప్రశ్నించకుండా కార్మిక వర్గానికి అన్యాయం చేస్తు న్నారన్నారు. ప్లాంట్ను ముందుకు తీసుకెళ్లెందుకు యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. యాజమాన్యం కార్మికుల ఆర్థిక ప్రయో జనాల విషయంలో దుర్మార్గంగా ఆలోచించకుండా కార్మికుల ప్రయోజనాలు, ప్లాంట్ ప్రగతి కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు నీరుకొండ రామ చంద్రరావు, నాయకులు కారు రమణ, బీఎంకె.నాయక్,బీఎస్.రాజు, జీవీ. సుబ్బయ్య, ఎస్‌పి.నాయుడు, వేణుబాబు, గొందేశి ప్రభాకరెడ్డి, డి.సాహూ, జెర్రిపోతుల మోహన్, గంగవరం గోపి పాల్గొన్నారు.

టిడిపి అధినేతను కలసిన పార్లమెంట్ కార్యదర్శి జోగా ముత్యాలరావు

విశాలాంధ్ర - ఆనందపురం : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్ర బాబు నాయుడును విశాఖ జిల్లా పార్లమెంటరీ కార్యదర్శి జొగ ముత్యాలరావు మంగళ గిరి పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం అధినే తతో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో భీమిలి శాసనసభ టికెట్ను బీసీలకు కేటాయించాలని, తెలుగుదేశం పార్టీకి గాని జనసేన గాని ఎవరికి కేటా యించిన సరే బలంగా పనిచేసే ఎమ్మెల్యేగా గెలిపిస్తామని, తెలిపారు. అధినేత దానికి సానుకూలంగా స్పందిస్తూ తప్పనిసరిగా చేస్తానని అలాగే మీలాంటి వారు పార్టీ కోసం కష్టపడుతున్నారు గాని ఇప్పటివరకు న్యాయం చేయలేదని అధికారంలోకి వచ్చిన వెంటనే మీలాంటి వారికి తగిన న్యాయం చేసి, అలాగే కుటుంబ సభ్యులు సభ్యులు యోగక్షేమాల గురించి అధినేత అడిగారని కార్యదర్శి తెలిపారు.

నిరవధిక సమ్మెలో పోస్టల్ ఉద్యోగుల ర్యాలీ

విశాలాంధ్ర - కె.కోటపాడు : గ్రామీణ తపాలా ఉద్యోగుల దేశవ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా కె.కోటపాడు, ఎ.కోడూరు, దేవరాపల్లి సబ్- పోస్టాఫీ సుల గ్రామీణ్ డాక్ సేవక్ (జి.డి.ఎస్.)లు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఇక్కడ ర్యాలీ నిర్వ హించారు. స్థానిక సబ్-పోస్ట్ ఆఫీస్ వద్దనుండి బజారువీధి వరకూ, అక్కడ నుండి మండల కార్యాలయాల వరకూ మెయిన్ రోడ్డు పై ర్యాలీ జరిపారు. ఈ ర్యాలీలో సివిల్ సర్వెంట్ హోదా వెంటనే ఇవ్వాలని, 8.00గంటల పనిభారం తగ్గించాలనీ, సర్వీసు ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలనీ,గ్రూప్ ఇన్యూరెన్స్ ఐదు లక్షలరూపాయలకు పెంచాలనీ, కుటుంబ సభ్యులతో సహా వైద్య సౌకర్యం కల్పించాలని గ్రామీణ్ డాక్ సేవక్ లు డిమాండ్స్ ఫ్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో జి.డి.ఎస్.లు బండారు ఫణీంద్ర పాత్రుడు, యడ్ల రమేష్, నంది ఫణిశేఖర్, శివ వేణుగోపాల్, దొగ్గ చంద్రి, నాయుడు, సురేష్ తదితరులు పాల్గొన్నారు

తూటిపాలలో జాతీయ ఇంధన పొదుపు దినోత్సవం

విశాలాంధ్ర - మాకవరపాలెం : మండల పరిషత్ ప్రాథమి కోన్నత పాఠశాల తూటిపాలలో ఈ రోజు ప్రధానో పాధ్యాయులు కోసూరు రాము ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పొదుపు దినోత్సవాన్ని జరిపారు. ఇంధన వినియోగాన్ని తగ్గిస్తే దేశ ఆర్థిక అభివృద్ధికి పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. పెట్రోలు డీజిల్ వంటి వాటికి ప్రత్యామ్నాయంగా బయో డీజిల్, ఇతనాల్, హైడ్రోజన్, సోలార్ ఎనర్జీ వంటి వాటిని వాడుకోవాలి. ఇంధనాన్ని పొదుపుగా వాడుకుంటే పర్యావరణంలోకి విడుదలయ్యే కర్బన వుద్గారాలు తగ్గించవచ్చు అని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులచే స్లొగన్స్ చెప్పించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోషి, లోవరాజు, నారాయణరావు పాల్గొన్నారు.

మూడో రోజుకు చేరిన తపాలా శాఖ గ్రామీణ ఉద్యోగుల నిరవధిక సమ్మె

విశాలాంధ్ర - చింతూరు : తమ కోర్కెల సాధనకై అఖిలభారత పోస్టల్ శాఖ ఉద్యోగులు చింతూరులోని సబ్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయం ఎదుట తలపెట్టిన నిరవధిక సమ్మె మూడో రోజుకు చేరింది. ఉన్నతాధి కారులు, కేంద్ర ప్రభు త్వం తమ కోర్కెలను ఆమోదించే వరకు సమ్మె సాగిస్తామని ఉద్యోగులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లి శ్రీనివాసరావు, శ్రీనుబాబు (గోడ్లగూడెం) ఆదినారాయణ, పులి వెంకట నారాయణ, సత్యనారాయణ రెడ్డి, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఘనంగా మరిడిమాంబ జాతర

విశాలాంధ్ర - యస్.రాయవరం : దార్లపూడి గ్రామంలో మరిడిమాంబ జాతర ఘనంగా జరిగింది. జాతర సందర్భంగా అమ్మవారి ఆలయం కు ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి దర్శించుకుని తమ మెక్కులు తీర్చుకున్నారు. భారీ విద్యుత్ అలంకరణ, బాణసంచా కాల్చారు. భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

ప్రభుత్వ భూమి ఆక్రమణపై ఫిర్యాదు

విశాలాంధ్ర - మాకవరపాలెం : ప్రభుత్వ భూమి ఆక్రమణ పై కలెక్టర్‌కి ఫిర్యాదు చేసిన మాకవరపాలెం గ్రామ కాపురస్తుడు రుత్తల నారాయణరావు. మండల కేంద్రంలోని నర్సీపట్నం నుండి విశాఖపట్నం పోవు రహదారిని ఆనుకొని సుమారు రెండు కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అయినదని ఈ నెల పదకొండు వతేది సోమవారం స్పందన కార్యక్రమంలో అతను ఫిర్యాదు చేశారు ,సర్వే నెంబరు 172/3 లోని ప్రభుత్వం భూమి లో గతంలో వీడివో వసతి గృహం ఉండేదని ఇదే భూమిలో కొంత భూమి భాగంలో మంచినీటి ట్యాంకు నిర్మించడం జరిగిందన్నారు. గతంలో మిగిలిన సుమారు 5 సెంట్లు భూమిని పక్కనే ఉన్న వడ్డాది గురుమూర్తి అనే వ్యక్తి ఆక్రమించేందుకు ప్రయత్నించగా మండల పరిషత్ అధికారులు నర్సీపట్నం ఆర్డిఓ సంబంధిత భూమిని పరిశీలించి ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించినట్లు నారాయణరావు ఫిర్యాదులు పేర్కొన్నారు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోకుండా మండల పరిషత్ అధికారులు సుమారు రెండు లక్షల రూపాయల నిధులు ఖర్చు చేసి చుట్టూ రక్షణ గోడ నిర్మించడం జరిగిందన్నారు ఇదే ప్రభుత్వ భూమి గతంలో ఆక్రమించడానికి ప్రయత్నించిన గురుమూర్తి నుంచి బూరుగుపాలెం కు చెందిన వబ్బల రెడ్డి వెంకటరమణ రిజిస్టర్ చేసినట్లు రికార్డులు సృష్టించినట్లు, దీనిపై మాకవరపాలెం తాహసిల్దార్ కు ఫిర్యాదు చేసిన స్పందించలేదని కలెక్టర్ కి చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆక్రమించదానికి ప్రయత్నిస్తున్న ప్రభుత్వ భూమిని కాపాడి కాజేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్పందన లో పిర్యాదు చేసినట్లు నారాయణరావు తెలిపారు.

అంగన్వాడీలు మూడవరోజు నిరవధిక నిరాహార దీక్ష

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అంగన్వాడీలు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష గురువారం మూడో రోజుకు చేరుకుంది తమ సమస్యల పరిష్కారం కోసం అంగన వాడీలు మూడు రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష చేపట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటివరకు తమ హామీలను నెరవేర్చలేదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పూనెం సత్యనారయణ విమర్శించారు మండల కేంద్రం రేకపల్లి సెంటర్లో నిర్వహిస్తున్న దీక్ష శిబిరాన్ని ఆయన పరామర్శించి వారికి మద్దతుగా మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి తీర్పు హామీ ప్రకారం వారందరికీ ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ఇలా అనేక సమస్యలతో అంగన్వాడీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీలపై అధికారులు రాజకీయ పార్టీల నాయకులు వేధింపులను ఆపాలని వారి డిమాండ్ చేశారు ఈ సందర్భంగా దీక్ష వద్ద వినూత్నంగా అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు వంట వార్పు నిర్వహించారు అంగన్వాడీల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని మాకు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు ముసురు రాజేశ్వరి సున్నం రంగమ్మ ఆయా గ్రామాల నుంచి విచ్చేసిన అంగన్వాడి ఆయాలు కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్‌తోనే సంక్షేమం అభివృద్ధి : దామా సుబ్బారావు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : ఆంధ్రప్రదేశ్‌కీ జగనే ఎందుకు కావాలి కార్యక్రమం, 86వ వార్డు ఎస్.సి కోలనిలో 01 (ఫకీరు తకియా) సచివాలయం పరిధిలో, వార్డు ఇంచార్జ్ దామా సుబ్బా రావు ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి పాల్గొని పార్టీ జెండాని ఆవిష్క రించారు. గత నాలుగున్నరేళ్ల వై.యస్.ఆర్.సీ.పీ పాలనలో (ఫకీరు తకియా) సచివాలయం పరిధిలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని సూచించే డిజిటల్ డిస్-ప్లే బోర్డును ఆవిష్కరించారు. సంక్షేమం అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని, అందుకే ప్రజలందరూ మళ్ళీ ఆంధ్రప్రదేశ్ కీ జగనే ముఖ్యమంత్రిగా రావాలని కోరుకొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు వెలుగుల పరశురాముడు, మండల అధ్యక్షులు గోవింద్, చేగొండి శ్రీనివాసరావు, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్ పట్నాయక్, వార్డు మహిళా అధ్యక్షురాలు నిర్మల, సచివాలయ కన్వీనర్లు నజీరుద్దీన్, ఖాసీం, యోహాను, అల్లావుద్దీన్, మాటూరి శ్రీనివాసరావు, పట్నాల రాజు, నరేంద్ర, గణేష్, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆకాంక్షలు నెరవేర్చే ప్రభుత్వం వైసీపీ

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : పేదల ఆకాంక్షలు నెరవేర్చే ప్రభుత్వం మా జగన్ ప్రభుత్వమే నంటూ రాజవొమ్మంగి మండలంలో చేపట్టిన రోడ్ షోలో ఎమ్మెల్సీ అనంతబాబు ఉద్ఘాటించారు. మండలంలో వట్టిగెడ్డ గ్రామం నుండి ప్రారంభమైన ఈ రోడ్ షో రాజవొమ్మంగి, కొండపల్లి, బోయ పాడు ఇలా పదహారు గ్రామాల మీదుగా లబ్బార్తి గ్రామం చేరుకుంది, ఈ కార్యక్రమంలో అనంతబాబు మాట్లాడుతూ ఇప్పటి వరకు ప్రభుత్వం మన్యంలో ప్రజల కొరకు చేపట్టిన అనేక పథకాలను,పెంక్షన్ లను సకాలంలో అందించే వాలంటీర్ వ్యవస్థ గురించి,ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసిన సచివాలయ వ్యవస్థ గురించి గ్రామ గ్రామన వివరిస్తు ముందుకు సాగారు, ఈ రోడ్ షోలో అనంతబాబుకి,ఎమ్మెల్యే ధనలక్ష్మికి ప్రతి గ్రామంలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు, ఈ కార్యక్రమంలో ఆయనవెంట పలు మండలాల జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, రాజవొమ్మంగి మండలాధ్యక్షుడు సింగిరెడ్డి రామకృష్ణ, జెడ్పిటిసి వడుగుల జ్యోతి ఎంపిపి గోము వెంకటలక్ష్మి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న పాలనలోనే గిరిజనులకు మేలు
అరకు నియోజకవర్గ నాయకులు పాంగి చిన్నరావు

విశాలాంధ్ర - అరకులోయ : మండలంలోని సుంకరమెట్టలో వై నాట్ 175 కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు పాంగి చిన్నరావు ఆధ్వర్యంలో గురువారం అంగరంగ వైభవంగా బారి జనాలతో జరిగింది.జై జగన్ నినాదాలతో హోరెత్తించారు .భారీ ర్యాలీ అనంతరం జరిగిన సమావేశంలో వైసిపి సీనియర్ నేత పాంగి చిన్నారావు మాట్లాడుతూ ఈ నాలుగున్నరేళ్ల కాలంలో బడుగు, బలహీన వర్గాలకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన పలు సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండలం ఎంపీపీ శెట్టి నీలవేణి ముఖ్య అతిథిగా పాల్గొని జగనన్న పాలనలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అలాగే ప్రజల సంక్షేమ రాజ్యం మరోసారి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. పించన్ల సొమ్ము పెంపు జనవరి నుంచి 3000 రూపాయలు ఇవ్వనునట్లుగా ఆయన అన్నారు. అనంతగిరి ఎంపిపి శెట్టి నీలవేణి మాట్లాడుతూ... జగనన్న సుపరిపాలన, సంక్షేమ రాజ్యం మరోసారి రావాలంటే వైఎస్ జగన్ మరోసారి ముఖ్యమంత్రిగా రావాలన్నారు. గిరిజనుల అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారనీ ఆమె తెలిపారు. అనంతరం వృద్ధులకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ గొల్లోరి ప్రసాద్ పాడి కృష్ణమూర్తి సొసైటీ బ్యాంక్ మాజీ డైరెక్టర్, బోడన్న పీసా కమిటీ అధ్యక్షులు దురియా సత్యనారాయణ, మాజీ సర్పంచ్ గుడివాడ ప్రకాష్ రావు, తదితరులు పాల్గొన్నారు.

యువగళం టీడీపీ విజయానికి సంకేతం
టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

విశాలాంధ్ర - భీమిలి : ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడే విధంగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర సాగు తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీ లకులు గంటా నూకరాజు అన్నారు. భీమిలి జోన్ 3వ వార్డు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో గంటా నూకరాజు అధ్యక్షతన అత్యవసర సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ బాబు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యువగళం ముగింపు సమావేశం ఈ నెల 20వ తారీకున భోగాపురం మండలం పోలిపల్లి వద్ద ఏర్పాటు చేస్తున్న సమావేశాన్ని దిగ్విజయం చేసే విధంగా ప్రతీ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కదలి రావాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, నందమూరి బాలకృష్ణ తదితరులు పాల్గొనే ఈ సమావేశంకి అందరూ కలసి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మారోజు సంజీవకుమార్, వాడమొదలు సత్యారావు, కొక్కిరి అప్పన్న, జలగడుగుల మురళి, రాజగిరి రమణ, గండిబోయిన పోలిరాజు, వియ్యపు పోతురాజు, పైడిపల్లి నర్సింగరావు, పిల్లా తాతారావు, యానాపు శ్రీను, శ్రీనివాసరావు మాస్టర్, శంకర్, మహేష్, వాడమొదలు రాంబాబు, లక్ష్మణరావు, తాతారావు, జరజాపు పాపారావు, దేవుళ్ళు, గరికిన చలపతి తదితరులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్రా'ను క్రీడాకారులు విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : గ్రామ సచివాలయ స్థాయిలో నేటి నుండి ప్రారంభమవుతున్న ఆడుదాం ఆంధ్ర టోర్నమెంటులో ప్రతి క్రీడాకారుడు పాల్గొని విజయవంతం చేయాలని డి.ఎల్.డి.ఓ ఆర్.పూర్ణిమా దేవి క్రీడాకారులకు పిలుపునిచ్చారు. ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఆడుదాం ఆంధ్ర ట్రయిల్ మ్యాచ్ డి.ఎస్.డి.ఓ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని టాస్ వేసి వాలీబాల్ ట్రయిల్ మ్యాచ్ ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ క్రీడలను నిర్వహించనున్నట్లు చెప్పారు. గ్రామీణ స్థాయిలో ఉండే క్రీడాకారులకు మరింత ప్రోత్సాహాన్ని అందించే దిశగా ఈ క్రీడలు ప్రారంభంకానున్నట్లు చెప్పారు. తద్వారా 15 ఏళ్ళు నిండి గ్రామీణ స్థాయిలో ఉండే ప్రతి క్రీడాకారుడు ఇందులో పాల్గొనేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, అందువలన వారు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. ముఖ్యంగా గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఇటువంటి క్రీడల్లో పాల్గొనడం వలన వారిలో మరింత ఉత్సాహం, ఉత్తేజం లభిస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామీణ స్థాయిలో ఈ క్రీడల పట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యత గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిపై ఉందని ఆమె స్పష్టం చేశారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి జూన్ గాలియోట్ మాట్లాడుతూ 15 ఏళ్ళు నిండిన గ్రామీణ/వార్డు స్థాయిలోని యువతీ, యువకులను, విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ క్రీడాకారుల్లోని ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్స హించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామ/వార్డు, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహిస్తుందని అన్నారు. అందులో భాగంగా క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బాడ్మింటన్ డబుల్స్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ క్రీడలకు చెందిన కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : రాజవొమ్మంగి ఆర్ అండ్ బి అదితి గృహం వద్ద ధర్నా చేస్తున్న అంగన్ వడి కార్యకర్తలు తమ సమస్యలు పరిష్కరించాలంటూ రోడ్ షో ద్వార అక్కడికి చేరిన ఎమ్మెల్సీ అనంతబాబుకి ఎమ్మెల్యే ధనలక్ష్మికి వినతిపత్రం అందజేశారు, ఈ సంద ర్భంగా నాయకురాలు వెంకలక్ష్మి మాట్లా డుతూ మాకు గౌరవ వేతనం వద్దు, కనీస వేతనం కావాలని, అలాగే ఉద్యోగం చేస్తూ చనిపోతే కుటుం బీకులకు ఎటువంటి సహాయం అంద లేదని, కనీసం చనిపోయిన ఉద్యోగుల దహన సంస్కా రాలకి సహాయం చేయటం లేదని తెలిపారు, ఇది విన్న అనంతబాబు మాట్లాడుతూ, ఇది నా పరిదిలో అంశం కాదని మీ సమస్య లన్నింటిని ముఖ్యమంత్రి జగన్ దృష్టికి తీసుకు వెళతానాని హామీ ఇచ్చారు,

గంగవరం : తెలుగుదేశం పార్టీ తెలిపారు తెలిపారు వంతల రాజేశ్వరి గంగవరం మండలం గంగవరంలో అంగన్వాడి వర్క్ ల రిలే నిరాహార దీక్షకు సంగీభావం తెలిపారు. అంగన్వాడీ వర్కర్లకు వైసీపీ ప్రభుత్వం మోసపూరితమైన హామీల వివరించి అంగన్వాడి వర్కల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వానికి కోరుతున్నాముఅని లేని పక్షంలో రాబోయే తెలుగు దేశం ప్రభుత్వంలోని మీకున్యాయం చేస్తామని భరోసా ఇచ్చి డిమాండ్ వివరాలు తీసుకొని తెలుగుదేశం జాతీయ నాయకుడు నారా చంద్రబాబు గారి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గంగవరం మండలం అధ్యక్షులు పాము అర్జున్ తెలిపారు ఎంపీపీ తీగలప్రభ ప్రధాన కార్యదర్శి దుమ్ముల భాను ప్రకాష్ యువత అధ్యక్షులు బొట్టా కృష్ణ పార్లమెంట్ ఐ టి డి పి కోఆర్డినేటర్ తోకల సత్తిబాబు తెలిపారు ఎంపీటీసీ బుల్లియమ్మ శారపు సత్య వేణి అలమండ సన్నీ బాబు జట్ల శ్రీను యట్టం నాగు నాయకులు అబ్బులు మరియు కార్యకర్తలు మద్దతుంజిల్ తెలిపారు

కే.కోటపాడు : అంగన్వాడి ఆయాలు టీచర్స్ మూడో రోజు మోకాళ్లపై నిరసన తెలిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, తెలంగాణ కంటే అదనంగా జీతాలు

పెంచుతానని ఇచ్చిన హామీ ని అమలు చేయలేదు అన్నారు. ఈరోజు ప్రభుత్వం యంత్రాంగం ద్వారా సచివాలయ మహిళా పోలీసులు ని పెట్టి అంగన్వాడి కేంద్రాలు తెరిపించాలని తాళాలు పగలగొట్టి ఈ దుర్మార్గ చర్యకు వ్యతిరేకంగా ఈ సేమ్మె మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడుతోందని ఇటువంటి చర్యలకు వెంటనే విడ నాడాలని మేము గత నాలుగు సంవత్సరాల నుండి అనేక ప్రభుత్వాలు చూస్తున్నామని అందువలన ఈ బెదిరింపులకు భయపడి లేదని డి .కుమారి, ఎం లక్ష్మి. పి భవాని. కే ప్రభా తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రాజెక్ట్ నాయకులు మరియు అంగన్వాడీల ఆయాలు పాల్గొన్నారు.

కే.కోటపాడు : జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అంగన్వాడీ కేంద్రాలు తెరిపించడానికి చర్యలు తీసుకుం టున్నట్లు సిడిపిఓ మంగతాయారు తెలిపారు. కే కోటపాడు దేవరపల్లి మండలాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు వీఆర్వో మహిళా పోలీస్ ఐసిడిఎస్ సూపర్వైజర్ పర్యవేక్షణలో పంచనామా నిర్వహించి తెరిపించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే దేవరాపల్లి చౌడువాడ వేచలం గ్రామాలకు సూపర్వైజర్ లను పంపించా మని అన్నారు. చిన్నారులకు గర్భిణీలకు బాలింతలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారికి పౌష్టికాహారం అందించేందుకు సెల్ఫ్ హెల్ప్ గ్రూపులతో వంట వండించి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించిన జియో టాకింగ్ ఫోటోలు ప్రభుత్వానికి పోస్ట్ చేయడం జరుగుతుంది అన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి
కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలి

విశాలాంధ్ర - అనందపురం : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం ఆనందపురం తాసిల్దార్ కార్యాలయం ఎదుట సిఐటీయు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఆర్ ఎస్ ఎన్ మూర్తి పాల్గొని మాట్లాడుతూ ఐసిడిఎస్ బడ్జెట్ పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు వలన బడ్జెట్ ను కుదిస్తాతున్నారాన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విధానాల వలన నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెంచేసారన్నారు. అంగన్ వాడిలమీన యాప్‌ల భారం మోపి విపరీత మైన పనిభారం మోపారన్నారు. ఇన్ని ఇబందులున్నా తట్టుకొని అంగన్ వాడి కెం ద్రాలను విజయ వంతంగా నడుపు తున్నప్పటికీ బిల్లులు బకాయి లు పేరుకు పోయాయన్నారు ఐసిడిఎస్ బడ్జెట్ పెంచి - అంగన్ వాడి కాంద్రాలను బలోపేతం చేయాలి. కనీస వేతనం 26,000/ రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కు అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు జిల్లా వైస్ ప్రెసిడెంట్ మూర్తి ఆర్ ఎస్ ఎన్ మూర్తి,ఐద్వా డివిజన్ కార్యదర్శి కే నాగరాణి అంగన్వాడి జిల్లా కోశాధికారి పద్మావతి, ఆనందపురం, పద్మనాభం భీమిలి, మధురవాడ మండలాల అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు.